వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 31 డిసెంబరు, 2023

## వ్యక్తి అదృశ్యం



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట్ మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన చింతకింది వెంకటయ్య గౌడ్ అనే 34 సంవత్సరాల వయసు గల వ్యక్తి గత రెండు నెలలుగా కనిపించకుండా పోయాడని ఆయన భార్య కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మతిస్థిమితం సక్రమంగా లేకపోవడం వల్ల అప్పుడప్పుడు తన భర్త ఇల్లు విడిచి వెళ్లి తిరిగి నెల రోజుల తర్వాత ఇంటికి వచ్చేవాడని, ఎప్పటి మాదిరిగానే రెండు నెలల క్రితం ఇంటి నుండి వెళ్లిన ఆయన రెండు నెలలైనా ఇంటికి రాకపోవడంతో తమ బంధుమిత్రులందరి దగ్గర వెతికినా ఆయన ఆచూకీ లభ్యం కాలేదని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు స్టేషన్ ఆఫీసర్ సురేశ్ బాబు తెలిపారు.

## వరి నారు మడి పరిశీలన



నిర్మల్ జిల్లా వాయస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 30: నిర్మల్ జిల్లాలోని సోన్ మండల కేంద్రంలో.చలి సమస్యను అధిగమించడానికి నారుమళ్ళపైన ఇనుప చువ్వలు/వెదురు కర్రలతో ఊతం ఇచ్చి పైన పలుచని పాలిథీన్ షీట్ లేదా పాలివూవెన్ యూరియా బస్తాలతో తయారు చేసిన వట్టాలతో సాయంత్రం వేళల్లో కప్పి ఉంచి మ రబీలో జింక్ లోప లక్షణాలు ఎక్కువగా కనబడతాయి. కాబట్టి లోపాన్ని సవరించాలి నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా యూరియా వేసినప్పుడు ఒక కిలో యూరియాకి, 2 గ్రా. కార్బండిజిమ్ ం మాంకోజెబ్ మిశ్రమ మందును. కలిపి వేసుకోవాలి రాత్రి వేళల్లో నీరు నిండుగా ఉంచి తెల్లవారు జామున తీసివేసి క్రొత్త నీరు పెట్టాలి నారు మడి లో అగ్గితెగులు నివారణకు 0.6 గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో రైతులు వెంకటనారాయణ ,మరియు రైతులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి



నిజామాబాద్: అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు నిజామాబాద్ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ సముదాయంలో ప్రజాపాలనపై ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తీర్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా నిర్లక్ష్యాన్ని వీడి, జవాబుదారీ తనంతో అత్యంత పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి ఆ డాటాను డిజిటలైజ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### ఎస్పీ డా.వినీత్.జి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్30: నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటన విడుదల చేశారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు.ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు.ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు.ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ ఏమోల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని తెలిపారు.మరికొంతమంది ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.అలాగే వేగంగా వాహనాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని తెలిపారు.రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు.అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు.పోలీసు వారు విధించే అంక్షలను ఎవరైన అతిక్రమించినా,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





# కాలాన్ని కనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను వాడాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్30: కాలానుగుణంగా వచ్చిన మార్పులతో విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను వాడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. శనివారం పినపాక బిటిపిఎస్ లో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటు నిర్వహణ పట్ల పర్యావరణం పై ఎలాంటి ప్రభావం పడుతుందని ఆయన అధికారులు అడిగి తెలుసుకున్నారు. 2017 వరకు సబ్ క్రిటికల్ విధానం వల్ల పర్యావరణంపై ప్రభావం, పడుతుందని మార్చాలని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రణాళిక చేసినట్లు చెప్పారు. సబ్ క్రిటికల్ వినియోగం వల్ల పర్యావరణంపై ప్రభావం పడుతుందని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని,. భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నందున రాబోవు రోజుల్లో ఇబ్బందులు లేకుండా వ్యవస్థ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం 10515.84 కోట్లు కాగా ఇప్పటివరకు 8295.53 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 4952 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు ఆయన చెప్పారు. రైల్వే ట్రాక్ నిర్మాణ దశలో ఉన్నదని సత్వరం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైల్వే వేగన్స్ నుండి వచ్చిన బొగ్గు దిగుమతికి తర్వాత వేగన్ టిల్లర్ ఉపయోగపడుతుందని పనులను సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. రోజుకు 13,209 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా 13995 మెట్రిక్ టన్నులు ఖర్చు అవుతున్నట్లు చెప్పారు. విద్యుత్ ప్లాంట్ కావాల్సిన బొగ్గను సింగరేణి సంస్థ మణుగూరు నుంచి తీసుకుంటున్నామని రైల్వే లైను పూర్తి కాకపోవటం వల్ల టిప్పర్ల ద్వారా బొగ్గును తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. రైల్వే లైను నిర్మాణ పనులు 40 శాతం పూర్తికాగా 30 శాతం పనులు లీగల్ కేసులు, భూసేకరణ ప్రక్రియలో ఉన్నదని చెప్పారు. సత్వరమే జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్లాంట్ లో 330 మంది ఇంజనీర్లు, 55 మంది అకౌంటెంట్లు, 16 మంది కెమికల్ సిబ్బంది, 21 మంది హెచ్ఆర్ సిబ్బంది, 573 ఓ అండ్ ఎం సిబ్బంది, ఫైర్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది 21 మంది మొత్తం 1016 మంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో భూములు ఇచ్చిన 340 మందికి ఉద్యోగ అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మహమ్మద్ మూర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి కృష్ణ భాస్కర్, పినపాక, వైరా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, సీఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన అక్షర స్కూల్ విద్యార్థులు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల మునిసిపల్ స్థానిక డా. బి. ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను జడ్చర్ల కు చెందిన అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు 132 మంది మరియు 4 ఉపాధ్యాయులు సందర్శించడం జరిగింది. వీరికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసులు గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య సాదరంగా ఆహ్వానించారు. ఆ స్కూల్ లో 8, 9 వ తరగతులు చదువుతున్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గార్డెన్ లోని వివిధ మొక్కలను పరిశీలించారు. వీరికి గార్డెన్ గురించిన వివరాలను గార్డెన్ కోఆర్డినేటర్ డా. బి. సదాశివయ్య మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి వివరించారు. తదుపరి విద్యార్థుల కు గార్డెన్ లోని ప్రతి భాగాన్ని, బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ మరియు తెలంగాణ స్టేట్ హెర్బరియం ను సమన్వయకర్త వివరించారు. రీసెర్చ్ లాబ్ లో జరుగుతున్న పరిశోధనల, అలాగే పాముల గురించి వివరించారు. విద్యార్థులు మాట్లాడుతూ మేము పుస్తకాలలో చదివిన అనేక మొక్కలను ఇక్కడ ప్రత్యక్షంగా చూడటం ఆనందంగా ఉందని తెలిపారు. అనేక అటవీ మొక్కలు, ఔషధ మొక్కలు ఇక్కడ ఉండటం గర్వకారణం అని విద్యార్థులు సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సదాశివయ్య, పరిశోధక విద్యార్థులు రమాదేవి, రాహుల్ ఉపాధ్యాయులు చందన, అనిత, కుమారస్వామి పాల్గొన్నారు.

# వెంచర్ల మాటున నయా వంచన

**ఇష్ట రీతిలో వెంచర్లు ఏర్పాటు చేస్తూ భూదందా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 30: నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని చాక్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ఇష్టానుసారం ప్లాట్లు ఏర్పాటుచేసి వ్యాపారం కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. భూమి రేట్లు అమాంతం పెరగడంతో లెక్కలు వచ్చిన పక్షి లాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడును జోరు అందుకోవడంతో ఈ వైపు అడుగులు వేస్తున్నారు. ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వెళ్లగకుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారం వ్యాపారం చేస్తున్నారు ఇలా జేబులో నింపుకుంటూ పబ్బం గడుపుతున్నారు. మీరు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను ఎంచుకొని అడ్డగోలుగా కొనుగోలు చేసి అనుమతి లేని స్థలాలను విక్రయిస్తున్నారు. ఇవి ఏవి తెలియక అమాయక ప్రజలు భూమిని కొనుగోలు చేసి చిక్కుల్లో చిక్కుతున్నారు. భూములను కొని కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. వీటిపై చర్యలు తీసుకుని



నాధుడే లేకపోవడంతో వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జిల్లాల పునర్వికరణ జరిగిన తర్వాత జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ పేపర్లు రెచ్చిపోతున్నారు దీనిలో ప్రముఖంగా నర్సాపూర్ మండల్ లో విపరీతంగా అడ్డగోలుగా వెంచర్లు పుట్టుకొస్తున్నాయి నర్సాపూర్ మండల్ గ్రామ చుట్టుపక్కల మరియు చాక్ పెల్లి అనుబంధ గ్రామం బూరుగపల్లి ఎక్స్ రోడ్ వంటి ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లాగా వెంచర్లు దర్శనమిస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా వ్యవసాయ భూమిని ఫ్లాట్ల రూపంలో మలిచి కోట్లు దండుకుంటూ జేబులు నింపుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి అయినప్పటికీ అధికారులు ఇటువైపు చూసి చర్యలు తీసుకునే పాపాన పోవడం లేదు. నిబంధనల ప్రకారం సాగుభూమి. ఇళ్ల స్థలాలుగా మార్చి అమ్మాలంటే. రెవిన్యూ డివిజన్ అధికారి అనుమతి తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి రుసుము చెల్లించాలి తర్వాత గ్రామపంచాయతీ నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. 10 శాతం భూమి ప్రజా అవసరాల కోసం స్థానిక సంస్థల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. రహదారి మురికి కాలువ విద్యుత మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేయాలి రహదారి నిర్మాణం 33 అడుగుల కన్నా తక్కువ ఉండకూడదన్నది నియమం. ఇండ్ల స్థలాలుగా మలిచిన భూములలో. ప్రభుత్వ వాటా లేదని అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేయర్ లా అండ్ రికార్డ్స్ నుంచి నిరభ్యంతరాలు లేవని పత్రాలను సమర్పించాలి. పట్టణ గ్రామీణ ప్రాంతాల అధికారుల నుంచి అనుమతి కచ్చితంగా తీసుకోవాలి ఇలాంటి నిబంధనలను ఏ ఒక్క రియల్ ఎస్టేట్ వ్యాపారి పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమంగా వెలసిన వెంచర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు కోరుకుంటున్నారు